అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
మంగళవారం 03 జనవరి 2023

అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి

నవతెలంగాణ - వాంకిడి



మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ విబూది రాజేశం అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. తెలుగుదేశం హయాంలో 1986లో ఎంపీపీ, ఇందానీ ఎంపీటీసీగా పనిచేసి మండల ప్రజలకు అనేక రకాలుగా సేవలందించారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొందరు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

అగ్ని ప్రమాదంలో దుకాణం దగ్ధం

నవతెలంగాణ- మంచిర్యాల

పట్టణంలోని ముకరం చౌరస్తాలో పూజా సామాగ్రి విక్రయించే దుకాణం సోమవారం అగ్ని ప్రమాదానికి గురైంది.



తెల్లవారుజామున జరిగిన సంఘటన పట్ల సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. దుకాణంలోని పూజ సామాగ్రి పూర్తిగా దగ్ధమైనట్లు యజమాని తెలిపారు. విలువైన పూజ సామాను ఆహుతి అయిందని పేర్కొన్నారు.

వృకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లంక రాఘవులు

నవతెలంగాణ-ఆదిలాబాద్అర్బన్



వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లంక రాఘవులు ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లాలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల్లో జిల్లా నుండి లంక రాఘవులు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆత్రం కిష్టన్న, పూసం సచిన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

ఈఎస్ఐ భవనాన్ని కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్‌కుమార్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రి భవనాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎస్ఐ ఆసుపత్రి భవనాలు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయనే సాకుతో పలువురు ఈ భవనాలను ఆక్రమించుకొని అందులో సిమెంట్, కంకర, ఇతర సామాగ్రి నిల్వ ఉంచుతున్నారని, చూసీచూడనట్లు వ్యవహరిస్తే వారు శాశ్వతంగా కబ్జా చేసుకునే ప్రమాదముందని అన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందితో పాటు టెక్నికల్ సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పాత భవనాలు కూల్చివేసి ఆ స్థలంలోనే వంద పడకల ఆసుపత్రి నిర్మించి కార్మికులకు వైద్యసేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యు రవి, ఈ శంకర్, జి సంజు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను ప్రారంభించిన జడ్పీటీసీ



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని గిరిజన గ్రామమైన పల్సి(బి) తండాలో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో సోమవారం కబడ్డీ పోటీలను జెడ్పిటిసి గోక గణేష్‌రెడ్డి, ఎస్సై ప్రవళిక కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ పోటీలు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. నేటి యువత క్రీడల వైపు మొగ్గు చూపాలని కోరారు. క్రీడలతో శరీర ఆరోగ్యంతో పాటు స్నేహ బంధాలు పెరుగుతాయన్నారు. అంతరించిపోతున్న కబడ్డీని మారుమూల గిరిజన ప్రాంతాల్లో సైతం వేలాది రూపాయల బహుమతులు అందజేయడం గొప్ప విషయమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంగూర్, ఉప సర్పంచ్ కళాబాయి, ఎంపీటీసీ హన్మంతు, ఝరి సర్పంచ్ రఘునాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న యాదవ్, మైనార్టీ నాయకుడు రఫీ, గ్రామస్తులు నారాయణ, ప్రకాష్, సునీల్, నరేందర్, దత్తురాం, ఉపాధ్యాయులు త్రయంబక్, గ్రామ యువజన సంఘం సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాసులు పంపిణీ



నవతెలంగాణ - సిర్పూర్(టి)

ప్రభుత్వం వివిధ వర్గాల సంక్షేమం కోసం అనేక రాయితీలతో కూడిన పథకాలను ప్రవేశపెడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రాజేశ్వర్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో 95 మంది దివ్యాంగులకు 50 శాతం రాయితీతో టీఎస్ ఆర్‌టీసీ బస్ పాసులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులను అన్ని రకాలుగా ఆదుకొని వారిని ఆర్థికంగా, సామాజికపరంగా ఇతరులతో సమానంగా లబ్ధిపొందాలనే లక్ష్యంతో పథకాలను ప్రవేశపెట్టి వారికి అండదండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ వెంకటరమణ, ఏపీఎం దుర్గయ్య, వికలాంగుల సంక్షేమ సంఘం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఇప్ప రవిశంకర్, తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షుడు కెకొరె రాజేందర్, మండలాధ్యక్షుడు ప్రవీణ్ పాల్గొన్నారు.

బీఎస్‌పీ అంటేనే భయపడుతున్న బీఆర్ఎస్

- కోనప్ప ఆగడాలు ఎక్కువయ్యాయంటూ వ్యాఖ్య
- నోటిఫైడ్ భూములను కూడా కబ్జా చేస్తున్న ఎమ్మెల్యే అనుచరులు
- బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



పాదయాత్ర చేపడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బహుజన సమాజ్ పార్టీ అంటేనే బీఆర్ఎస్ భయపడుతోందని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రెండో విడత బహుజన రాజ్యాధికార యాత్రను సోమవారం ఆయన కాగజ్‌నగర్‌లో ప్రారంభించారు. ముందుగా కాగజ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సంజీవయ్య కాలనీలో బీఎస్‌పీ జెండాను ఆవిష్కరించిన తర్వాత పట్టణంలోని పలు కాలనీలలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్‌పీ అంటే కేసీఆర్‌కు భయం ఎక్కువైందని అన్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని మండిపడ్డారు. విదేశాల నుండి వందల కోట్లతో అత్యాధునిక సాఫ్ట్‌వేర్ తెప్పించి మరీ ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. రైతు స్వరాజ్య వేదిక నాయకులను ఉద్దేశించి మంత్రి పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావని, వెంటనే ఆయన రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీని రైతులే ఉరికించి సాగనంపుతారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ దొంగల కోసమేనని, ఈ



సంజీవయ్యకాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ...

ధరణితో వందల ఎకరాలు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ప్రభుత్వం పూనుకుందని అన్నారు. బీఎస్‌పీ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని అన్నారు. పెరిగిన జనాభా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు.

కోనప్పకు సరైన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారు..

సిర్పూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోనప్ప ఆగడాలు ఎక్కువయ్యాయని ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. నా పాదయాత్ర కోసం పట్టణంలో ఫెక్సీలు కడితే తొలగించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. తమ పార్టీ అనుచరులపై కేసులు బనాయించడం, పేదల భూములను, నోటిఫైడ్ భూములను ఆక్రమించుకొని ఎమ్మెల్యే అనుచరులు రియల్ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇతర పార్టీల సర్పంచ్‌లను సస్పెండ్ చేయించడం, దో నెంబర్ దందాలు విచ్చలవిడిగా చేయడం చేస్తున్నారని అన్నారు. మొదటి రోజు పాదయాత్ర సంజీవయ్య కాలనీ, కౌసర్‌నగర్, అంబేద్కర్ చౌక్, ఎస్పీఎం కాలనీలలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో బీఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి, జిల్లా అధ్యక్షులు ఆకుల సంతోష్‌కుమార్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అర్షద్‌హుస్సేన్, నాయకులు రాంప్రసాద్, నవీన్, సిడాం జ్యోతి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే రేఖానాయక్
- రూ.5కోట్లతో సదర్‌మాట్ కాలువకు పూర్తి స్థాయి మరమ్మత్తులు
- రూ.16కోట్లతో ప్రధాన వంతెనల నిర్మాణం



నవతెలంగాణ-ఖానాపూర్

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖానాపూర్, కడెం మండలాల్లోని ఆయకట్టు పొలాలకు నీరందిస్తున్న సదర్‌మాట్ కాలువ భారీ వర్షాలకు దెబ్బతినగా పూర్తి స్థాయి మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5కోట్లు మంజూరు చేసిందన్నారు. ఖానాపూర్ రెంకుల వాగుపై ఇరువైపులా పెద్ద బ్రిడ్జి మంజూరైందన్నారు. నియోజకవర్గంలోని మంత్రులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల్లోనూ బిటి రోడ్ల కోసం రూ.51 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. కొందరు ప్రతిపక్ష నాయకులు పనిగట్టుకుని సదర్‌మాట్ ఆయకట్టు రైతులకు నీరు రాదని అసత్య ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని తెలిపారు. ప్రతి పంటకు నీరందిస్తామని, రైతులు నిర్భయంగా పంట వేసుకోవచ్చని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. నియోజకవర్గంలో ఎప్పటినుంచో ప్రజలు వేచి చూస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేసి చూపిందన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు రైతులను అయోమయం చేస్తున్నారన్నారు. రైతులు ధైర్యంగా పంటలు వేసుకోవచ్చని తెలిపారు. కాలువ తాత్కాలిక పనుల్లో ఒక చోట ఏర్పడిన సమస్యను రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ సుశీల్ కుమార్, ఈఈ రామారావు కడెం, ఖానాపూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఉన్నారు.

ప్రయివేటీకరణ యత్నాలు విరమించుకోవాలి

- సీఐటీయూ మండల మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్

నవతెలంగాణ - కౌటాల

పాలకులు ప్రయివేటీకరణ యత్నాలు విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సీఐటీయూ మహాసభకు హాజరై మాట్లాడారు. స్కీం వర్కర్లకు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించి కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆలిండియా కమిటీ పిలుపు మేరకు 2023, జనవరి 6న దేశవ్యాప్తంగా నిరసనలను విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8ఏండ్లు గడిచినా స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, మరోవైపు కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. కార్మికులంతా పనిభారంతో కూనరిల్లుపోతున్నారని, దశాబ్దాలకాలం నుండి దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు పనిచేస్తున్న ఆ సంక్షేమ ఫలాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద కార్మికులకు అందడం లేదని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్లను చట్టం పరిధిలోకి తీసుకురావడానికి నిరాకరిస్తున్నాయని, వారి సంక్షేమం గాలికొదిలేసిందన్నారు. దేశవ్యాప్తంగా 72 రకాల స్కీముల్లో తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లు 40 ఏండ్లకు పైబడి పనిచేస్తున్నారని, వీరిలో అత్యధికంగా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేరడంలో స్కీం వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 ఏండ్లుగా స్కీం వర్కర్లను మోసం చేస్తున్నాయని, సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోరాటాల ఫలితంగానే 2013, మే నెలలో 45 రకాల ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాయన్నారు.

అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐటీయూ మండల కన్వీనర్‌గా మోర్లె నాగేష్, కోకన్వీనర్‌గా శారద, మొగుర, కమిటీ సభ్యులుగా మొరేశ్వర్, ప్రకాష్, శంకర్, విమల, బోరబాయి, శ్రీలత, మమత, సంతోష్, సునీత ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు వెలిశాల కృష్ణమాచారి, అంగన్‌వాడీ, ఆశా, హమాలీ, మిషన్ భగీరథ, వీఆర్ఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలు కల్పించాలని ఓసీ రోడ్డుపై యువకుల ధర్నా

నవతెలంగాణ-జైపూర్



ఇందారం ఓపెన్‌కాస్ట్ గని ప్రభావిత గ్రామాలకు చెందిన యువకులు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇందారం, దొరగారిపల్లి గ్రామాలకు చెందిన యువకులు సోమవారం ఇందారం ఓపెన్‌కాస్ట్ గని రోడ్డుపై బైటాయించారు. హెవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న తమకు ఓసీలో డ్రైవర్ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విషయం తెల్సుకున్న ఓపెన్‌కాస్ట్ గని పీఓ శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని తక్షణమే ఉద్యోగావకాశం కల్పించాలని కోరడం సరికాదని సూచించారు. మూడు నెలల వ్యవధిలో ఉద్యోగావకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న ఎస్సై రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని ధర్నా చేస్తున్న యువకులకు సర్ది చెప్పారు. ఉద్యోగ అవకాశం కోసం శాంతియుతంగా, రాత పూర్వకంగా అప్పీల్ చేసుకోవాలే తప్ప రోడ్డుపై బైటాయించి వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గించకూడదని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కావొద్దని, ఉద్యోగావకాశం కోసం సంబంధిత అధికారులను కలిసి అర్హతను బట్టి ఉద్యోగం పొందడం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బంగారు పతక విజేతకు ప్రోత్సాహకం



నవతెలంగాణ-ఖానాపూర్

పట్టణంలోని పద్మావతినగర్‌కు చెందిన క్రీడాకారిని జక్కుల నిఖితకు సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత ఆధ్వర్యంలో ప్రోత్సాహక నగదును టీజీవో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్యాంనాయక్, క్లబ్ అధ్యక్షులు తాండ్ర చంద్రశేఖర్ అందజేశారు. ఇటీవల పంజాబ్‌లో జరిగిన అండర్ ఆర్మ్-2022 క్రికెట్ టోర్నమెంట్‌లో ఆల్ రౌండర్‌గా విశేష ప్రతిభ కనబర్చి బంగారు పతకాన్ని స్వాధీనం చేసుకుంది. క్రీడాకారిణికి జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో చదువుకుంటుంది. లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిఖిత గతంలో కూడా పలు విభాగాల్లో బంగారు, వెండి పతకాలు సాధించిందన్నారు. ఇటు ఆటల్లో అటు చదువులో కూడా చక్కటి ప్రతిభను కనబరుస్తుందని వారు కొనియాడారు. లయన్స్ క్లబ్ ద్వారా రూ.7000 విలువైన సైకిల్, జ్ఞాపికను అందజేశారు. అంతేకాకుండా అజ్మీరా శ్యాంనాయక్ స్పందించి రూ.5000 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కారింగుల వెంకటేశ్వర్లు, పాలెపు సుదర్శన్, ఉపాధ్యక్షులు ఎం.జితేందర్, కోశాధికారి డాక్టర్ సాయికిరణ్, డైరెక్టర్లు వెంకటస్వామి, భీంరావు, భూపతిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో ట్రాన్స్‌పోర్ట్ అసిస్టెంట్ కమిషనర్ పూజలు



నవతెలంగాణ-బాసర

సరస్వతీ అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణమనేని పాపారావు, నిజామాబాద్ జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు దర్శించుకున్నారు. బాసర చేరుకున్న వీరికి బాసర వెల్మ సంఘం సభ్యులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరికి కండువాలతో సన్మానించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం బాసర వెల్మ సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి బాసరలో నిర్మాణంలో వదిలేసిన వెల్మ సంఘం పనులను ప్రారంభించి భక్తులందరికి అందుబాటులో ఉండే విధంగా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, అంతేగాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆల్ ఇండియా వెల్మ అసోషియేషన్‌కు హైదరాబాద్ ఐదెకరాల భూమిని అందించారని, దాన్ని కూడా త్వరలోనే అందరికి అందుబాటులో ఉండే విధంగా పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. బాసరలో చౌల్ట్రీ కోసం ఎకరం భూమిని ఇచ్చిన దాత ఓని ధర్మారావు, రోడ్డు కోసం భూమిని అందజేసిన దాత ఓని దేవిదాస్‌రావును అభినందించి సన్మానించారు. వీరి వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీహరిరావు, ఏవీపీ ఉపాధ్యక్షుడు దివాకర్‌రావు, కోశాధికారి హరీష్‌రావు, సలహాదారు తిరుపతిరావు, చౌల్ట్రీ కన్వీనర్, ఈసీ మెంబర్ సందీప్‌రావు, గోనె శ్రీనివాస్‌రావు, రాజేందర్‌రావు, ప్రవీణ్‌రావు, సర్పంచ్ లక్ష్మణరావు, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-ఆదిలాబాద్అర్బన్

స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జోగు రామన్న పునరుద్ఘాటించారు. సోమవారం పట్టణంలోని విశ్వకర్మ ఆలయంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టణ స్వర్ణకారుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఆయన శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ మేరకు స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ కుల సంఘాల ప్రతినిధులు ఐక్యంగా ఉంటూ సంఘ అభివృద్ధికి పాటుపడాలన్నారు. కుల సంఘాల పరిధిలో రాజకీయాలకు తావివ్వకుండా ఒకరికొకరు తోడ్పు నిలవాలని సూచించారు. అధునాతన పరికరాల వల్ల స్వర్ణకారులైన చేతి వత్తుల కార్మికుల జీవనం ప్రశ్నార్థకమైందని, తాను గతంలో బిసి సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. సమస్యలపై ఉన్నతాధికారులు, సంబంధిత మంత్రులతో పాటు సీఎం కేసీఆర్‌తో చర్చించి సమస్యకు పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్, వేణుగోపాల్, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉదారి నగేష్, సత్యం, కౌన్సిలర్ అశోక్ స్వామి, నాయకులు సత్యం, అనిల్, భాస్కరచారి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాపురావుకు టీఏజీఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్



బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సోదరుడు బిక్కు నాయక్ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) నాయకులు సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే ను జిల్లా కార్యదర్శి పూసం సచిన్, ఉపాధ్యక్షులు లంకా రాఘవులు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- నేరడిగొండ



మండల పీఆర్‌టీయూ టీఎస్ నూతన క్యాలెండర్‌ను సోమవారం ఎంఆర్సీ భవనంలో ఎంపీపీ సజన్, ఎంఈఓ భూమారెడ్డి,డీటీ జగదీశ్వరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్టియు టిఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్, జిల్లా కార్యదర్శి ఎస్ రామకష్ణ, రాష్ట్ర కార్యదర్శి పాషా, రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మానందం, మండల అసోసియేట్ అధ్యక్షులు తానాజీ, మండలం మహిళా ఉపాధ్యక్షులు సిహెచ్. మల్లేశ్వర్ పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘ భవన పనులకు భూమిపూజ



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ మండలం బాధన్‌కుర్తి గ్రామంలో రూ.8 లక్షలతో చేపట్టిన మున్నూరుకాపు సంఘ భవన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రేఖానాయక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుల సంఘాలను అభివృద్ధి పరుచుకుంటూ వెళ్తున్నామని అన్నారు.దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉండాలన్నారు. బాధనకుర్తి మున్నూరుకాపు సంఘం భవన అభివద్ధి కోసం మరో రూ. రెండు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నాయకులు, మున్నూరుకాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన గిరి ప్రజల తమ సమస్యలను పరిష్కరించాలంటూ పీఓకు దరఖాస్తులు అందజేశారు. ఈ దర్బార్‌లో ఏపీఓ జనరల్ భీమ్రావ్, డిప్యూటీ డైరెక్టర్ డా.దిలీప్ కుమార్, అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మనోహర్, పీవీటీజీ ఏపీఓ ఆత్రం భాస్కర్, ఓఎస్డీ క్రిష్ణయ్య, ఏవో రాంబాబు, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ మెస్రం మనోహర్, ఉద్యానవన శాఖ అధికారి సుధీర్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-ఆదిలాబాద్ కలెక్టరేట్

బీఆర్‌ఎస్ పార్టీలో విధ్వంసాలకు తావులేదని, ఐక్యమత్యమే మహాబలమని ఆదిలాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బీజేపీ లాంటి విధ్వంసకర పార్టీలను అడ్డుకొని భారత దేశ ప్రజలకు అండగా ఉంటామన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మావలకు చెందిన ఎక్స్ సర్వీస్ మెన్ నరేందర్, బీజేపీ పార్టీ నాయకులూ రొక్కటి సంతోష్, యువకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా, వారికీ గులాబీ కండువాలు కప్పుతూ సాదరంగా ఆహ్వానం పలికారు.ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతను రెచ్చగొడుతూ కుల మతాలకు చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకునే బీజేపీ పార్టీ ప్రయత్నాలు ఇక సాగవని అన్నారు. ఆ పార్టీ నేతల మాటలను, దుష్ప్రచారాలను యువత నమ్మే పరిస్థితిలో లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, నాయకులూ ఏవన్, మెట్టు ప్రహ్లాద్, రాజు, సాగర్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇంటర్ ప్రినర్షిప్‌పై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఇంటర్ ప్రినర్షిప్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులకు సెల్ కన్వీనర్ డి. దయాకర్ ఇంటర్ ప్రినర్షిప్ లో ఎదగడానికి వివిధ కంప్యూటర్ అప్లికేషన్లను ఎలా ఉపయోగించాలనో విద్యార్థులకు తెలియజేశారు. వ్యక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇన్నోవేటివ్‌గా ఆలోచించి కొత్త వ్యాపారాలను సృష్టించవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ ఫ్యాకల్టీ డి.నారాయణ, జి. విద్యారాణి ఉన్నారు.

రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్ కలెక్టరేట్

రెడ్డి సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి త్వరలోనే రూ.కోటి రూపాయల నిధులను మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో రెడ్డి సంఘ భవన స్థలం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అదేవిధంగా పలువురు రెడ్డి కులస్తులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి గానూ గతంలో ఇచ్చిన హామీ మేరకు రూ.కోటి రూపాయల నిధులను అందచేస్తానని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫైల్ సైతం ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఉందని పేర్కొన్నారు. అన్ని వసతులతో భవనాన్ని నిర్మించేలా పూర్తి చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్ పవన్ నాయక్, సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారాయణరెడ్డి, రాం రెడ్డి, బాలూరి గోవర్ధన్ రెడ్డి, సుహాసినిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల

ముందస్తు అరెస్ట్ సరికాదు

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు



ఉట్నూర్‌లో..

నవతెలంగాణ-ఉట్నూర్

కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సరైంది కాదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు అన్నారు. అరెస్టు లను నిరసిస్తూ సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల నిధులను మంజూరు చేయకుండా ఆ నిధులను తప్పుదోవ పట్టించడం దారుణమన్నారు. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటనకు ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నాకు వెళ్తున్న టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో పాటు ముఖ్య నేతలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడంతో పాటు,గహ నిర్బంధం చేయడం ఆప్రజాస్వామికమన్నారు. అరెస్ట్ చేసిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచుల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిరుదుల లాజర్, షేక్ సలీం,దూట రాజేశ్వర్, రాహుల్, బచ్చల రవి, జైవంత్ రావు, ప్రేమ్, రజాగౌడ్, నిసార్ ఉన్నారు.

బజార్‌హత్నూర్ : నీళ్ల, నిధులు నియామకాల కోసం ఏర్పడిన ప్రత్యేక తెలంగాణలో గ్రామ పంచాయతీల అస్తిత్వాన్ని, హక్కులను తెలంగాణ రాష్ట్ర సర్కారు, ముఖ్యమంత్రి కేసీఆర్ హరిస్తున్నారని కాంగ్రెస్ మండల కన్వీనర్ సామాన్‌పెల్లి శేఖర్ విమర్శించారు. సోమవారం టీపీసీసీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని శివాజీచౌక్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెడరల్ వ్యవస్థలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలను అభివద్ధి పథంలోకి తీసుకురావాలి కానీ వాటి యొక్క నిధులను దారి మళ్లిస్తూ గ్రామాలను మురికి కూపాలుగా మారుస్తున్నారని, కనీసం సర్పంచులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో పంచాయతీరాజ్ శాఖ ఉందని, ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలకు ప్రతినెల రావలసిన రూ.250 కోట్ల రూపాయలను ఇప్పటికైనా విడుదల చేయాలని, గ్రామ సర్పంచులకు పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడాల శేఖర్, బాల రవి, బొమ్మెత్త నరసయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ భక్తుల రమేష్, అనిల్ చెట్ల పెల్లి, సాంబారి గణేష్ ఆత్మరామ్ , తదితరులు పాల్గొన్నారు.



బజార్‌హత్నూర్ లో..

పోడు రైతులందరికీ వెంటనే పట్టాలివ్వాలి

నవతెలంగాణ-ఖానాపూర్



పోడు రైతులందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య అన్నారు. సోమవారం ఖానాపూర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మాట్, సరస్వతి కెనాల్ 27, 28 డిస్ట్రిబ్యూటరీ సాగు రైతులకు చివరాయకట్టు వరకు నీరు ఇవ్వాలని అన్నారు. అటవీ హక్కుల పత్రాలు 2006 నుండి ప్రభుత్వాలు ఇవ్వలేదని అనేక పోరాటాల ద్వారా 2021 డిసెంబర్ హక్కు పత్రాల అప్లికేషన్లు తీసుకొని గ్రామ కమిటీలు వేసినప్పటికీ 2022 దాకా సర్వేలు చేయలేదని తిరిగి రైతాంగం పోరాటాలు చేసిన అనంతరం సర్వేలు ప్రారంభించారని అన్నారు. ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులు ఒక్కటై సాటిలైట్ సర్వే పేరుతో 2014 తర్వాత కొట్టిన భూములుగా చిత్రీకరించి తిరిగి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని ఆపాలని సాటిలైట్ సర్వే విధానం శాస్త్రీయ విధానం కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు రైతులకు సర్వే చేసిన భూములన్నింటికీ పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సదస్సులో సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సర్దార్ సింగ్, ఉపాధ్యక్షులు గోపి నరసయ్య, కేశవ్, సహాయ కార్యదర్శి మంచిగంటి లక్ష్మణ్, భోజన్న, జిల్లా నాయకులు రేగుల గంగన్న, గోనే స్వామి, ప్రసాద్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు బి వెంకటనారాయణ, పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యం.హరిత, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు సునారకర్ రాజేష్, లింగన్న, పిడిఎస్‌యు నిర్మల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలు చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

నవతెలంగాణ-ఉట్నూర్



ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని దినసరి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 57వ రోజుల వరకు చేస్తున్న దీక్షలకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా దినసరి కార్మికుల సంఘం అధ్యక్షుడు బాపురావ్ అన్నారు. ఐటీడీఏ కార్యాలయం ముందు చేస్తున్న దీక్షల్లో భాగంగా సోమవారం కార్మికులు భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గహల్లో, కార్యాలయాలలో ఎన్నో ఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్న దినసరి కార్మికుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యల శాంతియుతంగా చేస్తున్న నిరాహారదీక్షలకు ప్రభుత్వం నుండి స్పందిన లేకపోవడంతో బాధాకరమన్నారు. దినసరి కార్మికులకు ప్రభుత్వం ప్రతి నెల నెల వేతనాలు చెల్లించాలని, కార్మికులు చనిపోయిన కుటుంబంలో వారికి ఉద్యోగం కల్పించాలని, సమానపనికి సమాన వేతనం చెల్లించి, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



ఆదిలాబాద్ టౌన్ : టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని జిల్లా విద్యాశాఖాధికారి టి.ప్రణీత సోమవారం డీఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డైరీలో ఉపాధ్యాయులకు అవసరమైన విస్తతమైన సమాచారం సరళమైన భాషలో రూపొందించబడి ఉన్నదని అన్నారు. అధ్యాపక దర్శినిలో గత సంవత్సరంలో వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వులు ముద్రించారన్నారు. ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే టీఎస్ యూటీఎఫ్ డైరీ అధ్యాపక దర్శినిలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.స్వామి, ప్రధాన కార్యదర్శి వి.అశోక్, ఉపాధ్యక్షులు ఎ.సురేఖ, టి.సూర్య కుమార్, జిల్లా కార్యదర్శులు కె.శ్రీనివాస్, సి విలాస్, ఎ.ఇస్తారి, సోషల్ మీడియా కన్వీనర్ కె.శంకర్, వివిధ మండలాల బాధ్యులు ఆర్.మీరా, సీతారాం, ఎన్.గణేష్, ఎం.మహెందర్, బి.రాజ్ కుమార్, కె.రాజశేఖర్, ఆర్.అశోక్, ఎ.నగేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన బోథ్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆదిలాబాద్ కలెక్టరేట్

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్‌ను డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తం యాదవ్, పీఏసీఎస్ చైర్మెన్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని షీటీం ఇన్చార్జి ఏఎస్ఐ సునీత సూచించారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మహిళ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో డయల్ 100 నంబర్ కు ఫోన్ చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలకు ఎవరైనా వేధింపులకు గురి చేస్తే సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

సర్పంచుల ముందస్తు అరెస్టులు సిగ్గుచేటు



నవతెలంగాణ-దిలావర్‌పూర్

హైదరాబాదులో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సోమవారం తలపెట్టిన ధర్నాలో పాల్గొనే వీలు లేకుండా సర్పంచుల జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డికింది ముత్యంరెడ్డి, మండల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను తెల్లవారు జామున పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సర్పంచుల సమస్యలు, పెండింగ్ బిల్లులు, నిధుల గురుంచి పోరాడితే ఈ విధంగా ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయించి నిర్బంధించడం సిగ్గుచేటని సర్పంచులమంతా ఏకమై త్వరలో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతామని సర్పంచ్ వీరేష్ కుమార్ పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో మంద మల్లేష్, రవి నాయక్, ముత్యం, రషాద్ తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఎంఈఓ ఆశన్న పాఠశాల విద్యార్థులతో సిబ్బందిలతో కలిసి కేక్ కట్ చేశారు.ఒక్కరి నొకరు శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వినతి

నవతెలంగాణ-లక్ష్మణచాంద

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం మండల తహసీల్దార్ కి మండల టియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు,డబుల్ బెడ్రూంలు ముంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు గోలి గంగాధర్, జర్నలిస్టులు పోశెట్టి, రాజు, ఈశ్వర్, శేఖర్, మహేష్, ముత్యం, శ్రీనివాస్, నరేష్, రాజేందర్, ప్రసాద్, రాజా గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలో సోమవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వేణుగోపాలస్వామి ఊరేగింపు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, సర్పంచ్ ముత్యం రెడ్డి,ఈటెల శ్రీనివాస్, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఇచ్చోడ

పోస్టలుసేవలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్‌శాఖ సూపరింటెండెంట్ కేబీఆర్ ప్రసాద్ అన్నారు. సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని శివాజీ చౌక్ సమీపంలో నూతనంగా నిర్మించిన తపాలాశాఖ కార్యాలయాన్ని స్థానిక అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పోస్టల్‌శాఖలో సేవింగ్స్ బ్యాంకు, రికవిరింగ్ డిపాజిట్లు, నెలవారి ఆదాయ పథకాలు, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ పథకాలు, సుకన్య సమృద్ధి ఖాతాలు, ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్, పోస్టల్ లైఫ్ ఇన్సు రెన్స్ వంటి వివిధ రకాల సేవల్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

సారంగాపూర్ వైద్యాధికారిగా డా. సుభాష్

నవతెలంగాణ-సారంగాపూర్

సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ సుభాష్‌ను నియమిస్తూ జిల్లా వైద్య అధికారి డాక్టర్ ధన్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో తానూర్, పెంబి పీహెచ్సీలలో మెడికల్ ఆఫీసర్ గా పనిచేసిన ఆయనను సారంగాపూర్‌కు బదిలీ చేశారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-కెరమెరి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి సుర్ధపూర్ గ్రామం సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సాకడ గ్రామానికి చెందిన బొజ్జిరావు తన భార్య ఇందిరా బాయిని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు ద్వి చక్ర వాహనంపై కొరారి గ్రామానికి బయలుదేరాడు. అదే సమయంలో జైనూర్ మండలానికి చెందిన మోతీరాం తన స్నేహితుడితో కలిసి ఆసిఫాబాద్ నుంచి జైనూర్‌కు ద్విచక్ర వాహనంపై వచ్చే క్రమంలో సుర్ధపూర్ గ్రామ సమీపంలో ఎదురెదురుగా ఢీకొనడంతో బొజ్జిరావు (30) తలకు తీవ్ర గాయాల పాలై సంఘటన స్థలంలో నే మతి చెందినట్లు ఎస్సై తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనం నడిపిన మోతీరాంపై చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య ఇందిరా బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజం

నవతెలంగాణ-మంచిర్యాల

క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. సోమవారం పట్టణంలోని 16వ వార్డ్ కౌన్సిలర్ బోరిగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వర్గీయ బోరిగం రాజయ్య జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. సాయంత్రం విజేతలకు బహుమతులు మున్సిపల్ ఛైర్మన్ పెంట రాజన్న, నడిపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ విజిత్ రావు అందజేశారు. కౌన్సిలర్లు, నాయకులు గాదె సత్తన్న, పల్లపు తిరుపతి, సింగిల్ విండో ఛైర్మన్ సందెల వెంకటేశ్, సుధమల్ల హరికృష్ణ, పోరెడ్డి రాజు, తాజొద్దిన్, రవీందర్ రావు, సురేశ్ బల్దా, మోతె సుజాత, అంకం నరేష్, శ్రీరాముల మల్లేష్, పడాల రామన్న, పడాల శ్రీనివాస్, బల్లపెల్లి సత్తన్న, సాగర్ యాదవ్, పడాల రవీందర్, గడప రాకేష్ పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నవతెలంగాణ-నస్పూర్

2022-23 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి మూడు నెలలు మాత్రమే ఉందని, మూడు నెలలు ఉద్యోగులు అధికారులు అందరు కలిసికట్టుగా రక్షనతో కూడిన ఉత్పత్తి సాధించి, నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో అందరూ కీలక పాత్ర పోషించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి అన్నారు. సోమవారం జీఎం ఎస్ఆర్పి3, 3ఎ, ఎస్ఆర్పి1, ఆర్కే5, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, ఆర్కే8 డిస్పెన్సరీలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఆర్పి3,3ఎ,ఆర్కే5 గనిలో ఎస్ఎల్పి ద్వారా ప్రమోషన్ పొందిన వారికి పదోన్నతి పత్రాలను అందజేశారు. అలాగే డిస్పెన్సరీలో ఉత్తమ ఉద్యోగులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం త్యాగరాజు, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, ఎస్ఆర్పి గ్రూప్ ఏజెంట్ గోపాల్ సింగ్, ఏరియా సర్వే అధికారి వెంకటేశం, డిప్యూటీ సీఎంఓ డాక్టర్ పి.రమేష్ బాబు పాల్గొన్నారు.

మాజీ మంత్రి గడ్డం వినోద్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాసిపేట

మండలములోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో ఇటీవల వల్క సాగర్ అనే యువకుడు చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గడ్డం వినోద్ మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రత్నం ప్రదీప్ ద్వారా ఆ కుటుంబానికి రూ.5 వేల నగదు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజమౌళి, గుండా రాజుకుమార్, వల్క చిలుకయ్య, సల్లూరి సమీల్ కుమార్, షైక్ షారుక్, దుర్గం ప్రవీన్, బన్న రవి రాజా పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ప్రెస్‌క్లబ్ కార్యవర్గం శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్‌ను సోమవారం ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం డీపీఆర్ఓ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కలిసి సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిప్ప సురేష్, ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు కోశాధికారి శ్రీధర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ప్రకాష్ గౌడ్, సంతోష్, సతీష్, చారి, శ్రీకాంత్, నితేశ్, అబ్దుల్ హన్నన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ నిధుల విషయంలో ద్వంద వైకరికి వ్యతిరేకంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టే ధర్నాను అడ్డుకునేందుకు పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టులు చేశారు. పట్టణ పరిధిలోని కాంగ్రెస్ నాయకులను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నిటి రఘునాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాస్, చెన్నూర్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ జూంబిడి రమేష్, యూత్ కాంగ్రెస్ కొట్టె రాజన్న, మల్లరెడ్డి రామకృష్ణ ఉన్నారు.

కాసిపేట : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర సర్పంచ్‌ల సమస్యల పై చేపట్టిన ధర్నాకు వెళుతున్న పెద్దనపల్లి సర్పంచ్ వేముల కృష్ణను కాసిపేట పోలీస్‌లు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ఎక్కడా లేని విధంగా సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని తెలాపారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి నిరంతరం కషి చేస్తున్నారు. వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించడంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 15 ఫైనాన్స్ డబ్బులు కుడా సర్పంచ్‌లకు తెలియకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం అంత్యంత హేయమైన చర్యఅని అన్నారు. ఇలా పోలీసులతో ఎన్ని రోజులు ఈ అక్రమ అరెస్టులతో ఆపగలుగుతారు అని అన్నారు .రాబోయే రోజుల్లో కచ్చితంగా ప్రజలు తిరగబడుతారని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు అండగా ఉంటారని హెచ్చరించారు.

ఆదర్శ పాఠశాలలో జిల్లా స్థాయి నెట్ బాల్ ట్రయల్ సెలక్షన్స్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం జిల్లాస్థాయి నెట్ బాల్ ట్రయల్ సెలక్షన్స్ నిర్వహించారు. సందర్భంగా నెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఆదర్శ జూనియర్ కాలేజ్, ఆదర్శ డిగ్రీ కాలేజ్, సిర్పూర్(టి) జూనియర్ కాలేజ్, సెయింట్ మేరి పాఠశాల ఆసిఫాబాద్, మేరీ పాఠశాల కౌటాల, కాగజ్‌నగర్ నుంచి టీంలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన వారు ఈనెల 6, 7 తేదీల్లో ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ సీనియర్ విభాగంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నెట్ బాల్ అధ్యక్షులు అలి బిన్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.తిరుపతి, కోచ్ ఏ.హరీష్, ప్రభాకర్, పి ఈటీలు అర్చన కుమారి, సునీత పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నవతెలంగాణ 2023 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా కేంద్రంలో తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడానికి పత్రికలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ మహేష్, సిసి ప్రసాద్ పాల్గొన్నారు.

డిఐఈఓ కార్యాలయంలో..

డిఐఈఓ కార్యాలయంలో జిల్లా నోడల్ అధికారి శ్రీధర్ సుమన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి కళాశాల ప్రిన్సిపాల్ అమీరున్నీసా, సిబ్బంది వెంకటేష్ పాల్గొన్నారు.

స్కీముల ప్రయివేటీకరణ ఆపాలి

- 6న దేశ వ్యాప్త నిరసనలు
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్



నవతెలంగాణ-మంచిర్యాల

కేంద్ర ప్రభుత్వం స్కీముల ప్రైవేటీకరణ ఆలోచనను మానుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజీత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అవుతుందని, ఈ కాలంలో స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ అన్నారు. ఒకవైపు ఆకాశనంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, మరోవైపు చాలి చాలని వేతనాలతో కేంద్రం, రాష్ట్రం ప్రవేశపెట్టిన స్కీం లలో పని చేస్తున్న వర్కర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్లను చట్ట పరిధిలోకి తీసుకురావడానికి నిరాకరిస్తోందని, వారి సంక్షేమన్ని గాలికి వదిలేస్తోందని అన్నారు. స్కీములను నిర్వీర్యం చేసే అనేక నిర్ణయాలను తీసుకొస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా తన పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజనం, గ్రామీణ ఉపాధి హామీ, ఎన్‌హెచ్ఎం వివిధ స్కీమ్‌లు, ఐకేపీ వీఓఏ, సర్వశిక్ష అభియాన్ తదితర 72 స్కింమ్‌లు దేశ వ్యాప్తంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. వీటిలో అత్యధికులు మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే ఎక్కువ మంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేరవేయడంలో స్కీం వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. చట్ట బద్ధత, సౌకర్యాలు కల్పించకుండా నేటికీ ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా స్కీం వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కరం కోసం అనేక పోరాటాలు చేశారని, ఈ పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45 ఇండియన్ లేబర్ కన్ఫ్యూరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీంల ప్రైవేటికరణ ఆపాలని తీర్మానం చేసినట్లు గుర్తు చేశారు. ఈ నిర్ణయం జరిగి 8 ఏండ్లు దాటిందని తెలిపారు. స్కీముల ప్రైవేటీకరణ, స్కీం వర్కర్ల సమస్య పరిష్కరించాలని కోరుతూ 2023 జనవరి 6 న జరిగే దేశ వ్యాప్త నిరసన కార్యక్రమల్లో స్కీం వర్కర్లు అందరు ఐక్యంగా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ప్రకాష్, భానుమతి, రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షులు సమ్మక్క, శ్రీనివాస్, రాజేశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శులు, భాగ్యరాజ్, శోభ, రవి, శంకర్ పాల్గొన్నారు.

అందుబాటులో న్యాయ సేవాధికార సంస్థ

- ఆసిఫాబాద్ జిల్లా జడ్జి రవీంద్ర శర్మ
- న్యాయ సేవాధికార సంస్థల ప్రారంభోత్సవం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజలకు అందుబాటులోకి న్యాయం తీసుకురావడమే న్యాయ సేవాధికార సంస్థల ధ్యేయమని జిల్లా జడ్జి రవీంద్ర శర్మ పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ శరీన మహ్మద్, జిల్లా ఎస్పీ సురేష్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే కొత్త జిల్లాల ఆవిర్భావం తర్వాత ప్రజలకు అందుబాటులోకి న్యాయం వచ్చిందన్నారు. అయితే చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం అవసరమన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ప్రారంభం వల్ల రాజి పడే కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు న్యాయ సేవాధికార సంస్థల వినియోగించుకోవాలని సూచించారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ శరీనా



మహమ్మద్ మాట్లాడుతూ కొమరం భీం జిల్లా లాంటి జిల్లాలు న్యాయ సేవాధికార సంస్థ అవసరం ఉందన్నారు. ప్రజలకు గతంలో చట్టాలపైన అవగాహన లేదని, ప్రస్తుతం కొంతమంది ఇంకా అభివృద్ధి కావాల్సిన అవసరం ఉందన్నారు. లీగల్ సర్వీసెస్ కార్యాలయం ద్వారా సేవలు మరింత వేగం పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. లోక్ అదాలత్ పైన కొంత భారం తగ్గుతుందన్నారు. జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేకమంది నిరపరాదులు అపరాదులుగా అపరాధులు నిరపరాదులుగా మారుతున్నారని దీనికి కారణం చట్టాలపై అవగాహన లేకపోవడమేనన్నారు. చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లీగల్ సర్వీసెస్ కార్యాలయం ద్వారా ఇది సాధ్యమయ్యే అవకాశం ఉంటుంది తెలిపారు. అంతకుముందు హైకోర్టు ఉజ్జల్ బియాన్, తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జడ్జి నవీన్ రావు వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా 23 జిల్లాల్లో లీగల్ సర్వీసెస్ అథారిటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాబు, ప్రధాన కార్యదర్శి నరహరి, కోశాధికారి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు సురేష్, దీపక్, జగన్మోహన్ రావు, రవీందర్, జీవిఎస్ ప్రసాద్, చంద్రకుమార్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ముత్యంపల్లి క్రీడా మైదానంలో షేక్ వలీహైదర్ స్మారక జాతీయ స్థాయి క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి జట్లను ఎంపిక చేసిన అనంతరం బ్యాడింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలోని ముత్యంపల్లిలో జాతీయ పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. దేశం నుంచి 36 జట్లు రావటం గర్వకారణమని, గ్రామీణ ప్రాంతంలో నేషనల్లో ఆడిన వారు కూడా రావడం సంతోషకరమన్నారు. క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారులు ఎప్పుడూ ఉంటాయన్నారు. క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతో దోహదపడడంతో పాటు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడుతాయన్నారు. ఆటలో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు నియమ నిబంధనలు పాటించాలన్నారు. ముత్యంపల్లి క్రీడా మైదానంలో ఇచ్చిన మాట ప్రకారం జిమ్ మంజూరు చేయడం జరిగిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. దీంతో పాటు మైదానం చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఇటీవల కాసిపేట తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విక్రంరావు, సర్పంచ్ ఆడె బాదు, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, ఎంపీటీసీ రాంచందర్, సర్పంచ్లు రాంటెంకి శ్రీనివాస్, సంపత్, ఉప సర్పంచ్‌లు సుమన్, సూర్య ప్రకాష్, గ్రామ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, మోడల్ ప్రిన్సిపల్ అందె నాగ మల్లయ్య, ఎంపీటీసీ చంద్రమోళి, మాజీ జడ్పీటీసీ చౌత్ సత్తయ్య, మోటూరి వేణు, ప్రేంకుమార్, లంక లక్ష్మణ్, వాస్ దేవ్. దుర్గం రాంచందర్, కుమ్మరి శేఖర్, మాను సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

నవతెలంగాణ-కోటపల్లి

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల కలెక్టర్ భారతి హోళికేరి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రజావాణికి హాజరై మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ప్రజా పిర్యాదులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలని అన్నారు. ప్రజల వద్దకు వారి సమస్యలను పరిష్కరించడం మే లక్ష్యంగా ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, గత ప్రజావాణిలో పెండింగ్ ధరఖాస్తులకు గల కారణాలను జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ పాల్గొన్నారు.

కలప కేసులో నలుగురికి 14 రోజుల రిమాండ్

నవతెలంగాణ-జన్నారం

అటవీ డివిజన్ పరిధి తాళ్లపేట రేంజ్ రోటిగూడ గ్రామానికి చెందిన నలుగురు అక్రమ కలప రవాణా చేయగా పట్టుబడ్డారు. చిలువేరు సత్తయ్య, కుంట రమేష్, బోదాస్ మల్లేష్, కే.రమేష్‌లకు, లక్షెట్టిపేట కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్లు తల్లాపేట ఎఫ్ఆర్ఓ రత్నాకర్ రావు తెలిపారు. ఈ నలుగురు గతంలో అక్రమంగా కల్ప తరలిస్తూ పట్టుబడగా వారిని అటవీశాఖ అధికారులు మెజిస్ట్రేట్ ముందు సోమవారం హాజరు పరచగా ఈ మేరకు తీర్పునిచ్చారు.

కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-జన్నారం

కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి మున్నూరు కాపులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశం మందిరంలో మండల మున్నూరు కాపు సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్నూరు కాపు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కాపు సంఘం ఆధ్వర్యంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, ఎంపీపీ మాదాడి సరోజన, వైస్ ఎంపీపీ సుతార్ వినయ్ కుమార్, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, తహసీల్దార్ కిషన్, ఎంపీడీఓ అరుణ రాణి, ఎంపీఈఓ రమేష్, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు ముత్యం సతీష్, శ్రీపతి బుచ్చన్న, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మమ్మద్ రియాజుద్దీన్ పాల్గొన్నారు.

విశ్వనాథ ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి

నవతెలంగాణ-మంచిర్యాల

వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్తర ద్వార దర్శనంతో భక్తులు దైవ దర్శనం చేసుకున్నారు. ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, యువజన నాయకుడు విజిత్ రావు, ఆలయ చైర్మన్ సిరిపురం శ్రీనివాస్, డైరెక్టర్‌లు బోడ రీనారానీ దాస్, జెట్టి చరణ్ దాస్, మంతెన గట్టన్న, ఆలయ ఈఓ రవి, అర్చకులు బట్టచార్య పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి పత్రాల అందజేత



నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేటగనిలో ప్రమోషన్లు పొందిన ఉద్యోగులకు ప్రమోషన్ పత్రాలను మందమర్రి బీఎం చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. కాసిపేట గనిని సందర్శించి అనంతరం పత్రాలను అందించారు. దీంతో పాటు విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతులు అందించారు. గైర్హాజరవుతున్న కార్మికులు కాసిపేటలో ఎక్కువగా యువత ఉందని, దీని వల్ల సంస్థకు, ఉద్యోగికి నష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏజెంట్ కుర్మ రాజేందర్, ఏఎస్ఓ ఓదేలు, మేనేజర్ అల్లావుద్దీన్, సంక్షేమాధికారి గౌస్ జీషాన్, యూనియన్ నాయకులు దాగం మల్లేశ్, బియ్యాల వెంకటస్వామి, మీనుగు లక్ష్మీనారాయణ, సమ్మయ్య, బైరి శంకర్, ఎస్వో సునీల్, ఇంజనీర్ బాబు, మధూకర్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్ల వాడకందారులకు జరిమానా

నవతెలంగాణ-నస్పూర్

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా, నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లపై చెత్త కాలుస్తున్న, ప్లాస్టిక్ వాడుతున్న షాపులను గుర్తించి సోమవారం నస్పూర్ మున్సిపల్ అధికారులు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ఫ్లడ్ కాలనీలో రోడ్లపై చెత్త కాలుస్తున్న వారికి రూ.5వేలు, కిరాణం షాపులలో ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని రూ.10వేల జరిమానాలు విధించారు. నస్పూర్ పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉంచాలని, ఎవరైనా ప్లాస్టిక్ కవర్లను వినియోగించినట్లయితే భారీజరిమానాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో శివ రామకృష్ణ, వార్డు ఆఫీసర్ నర్సింలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచడమే టాస్క్ లక్ష్యం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులు నైపుణ్యాలు పెంచడమే టాస్క్ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. డిగ్రీ విద్యార్థులకు టాస్కులో శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటుచేసిన శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలు పెంచడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకోవడంతోపాటు సాఫ్ట్ వేర్ రంగంలో అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సురేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ పాల్గొన్నారు.

బ్యాంక్ ఆన్‌లైన్ లావాదేవీలపై అవగాహన

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలలో ఆదివారం ఇందన్‌పల్లి, కలమడుగు తెలంగాణ గ్రామీన బ్యాంకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కలాజాత బృందం పాటలు, మ్యాజిక్ షోలు నిర్వహించి బ్యాంకు సేవలను, ఇన్సూరెన్స్, రుణాలు, సేవింగ్, వివిధ స్కీమ్ లగురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఇందన్‌పల్లి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ మహేష్, కలమడుగు బ్యాంకు క్యాషియర్ సృజన్, సిబ్బంది శ్రీకాంత్, సత్తన్న పాల్గొన్నారు.

వైభవంగా ముక్కోటి ఏకాదశి

నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక దేవాలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి ఉత్సవ విగ్రహాలను భాజాభజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎంపీపీ రోజారమణి వెంకన్న, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు జగ్గాగౌడ్ శారద దంపతులు పాల్గొని అభిషేకం చేశారు. అనంతరం ఉత్తర ధారదర్శనం నిర్వహించారు. మండల కస్తూర్బాగాంధీ ప్రత్యేకాధికారిని అరుణ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, కృష్ణపెల్లి సర్పంచ్ వడ్డెపల్లి లావణ్య, శ్రీ రంగనాయక ఆలయ అభివృద్ధి నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 03 జనవరి 2023

నిజాయితీ చాటుకున్న ఆలయ హోంగార్డు

నవతెలంగాణ-బాసర



సరస్వతిదేవి సన్నిధిలో సోమవారం భక్తుడు మరిచిపోయిన సెల్‌ఫోన్ భక్తుడికి ఇచ్చి తన నిజాయితీ చాటుకున్నా హోంగార్డు రవిని భక్తులు, ఆలయ సిబ్బంది అభినందించారు. హైదరాబాద్‌కు చెందిన భక్తుడు తన సెల్‌ఫోన్‌ను ఆలయ సన్నిధిలో మర్చిపోయాడు. గమనించిన హోంగార్డు రవి ఫోన్‌ను భద్రపరిచి భక్తుడికి ఆలయ అధికారుల సమక్షంలో అందజేశారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-సారంగాపూర్



మండల కేంద్రంలోని వివేకానంద ఉన్నత పాఠశాల విద్యార్థులు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లో సైబర్ నేరాలు, షీటీం, కోర్టు కేసులు, సోషల్ యాక్టివిటీస్‌పై అవగాహన కల్పించారు.

సదర్‌మాట్ సరస్వతి కెనాల్‌కు రూ.20కోట్లు మంజూరు చేయాలి



నవతెలంగాణ-ఖానాపూర్

ప్రభుత్వం సదర్‌మార్‌ట్ సరస్వతి కెనాల్ లైనింగ్ పనులకు రూ.20కోట్లు మంజూరు చేయాలని ఏఐకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నంది రామయ్య అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సదర్‌మాట్ కెనాల్‌కు అక్కడక్కడ గండ్లు పడి నీరు వృథా అవుతోందని, దీని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి కెనాల్ లైనింగ్ పనుల కోసం నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆయకట్టు కింద వేలాది ఎకరాలు సాగు అవుతోందని, కానీ ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ లోపం, సరిపడే సిబ్బంది కూడా లేక రైతులకు నష్టం జరుగుతోందని తెలిపారు. లైనింగ్ పూర్తి చేసి పిల్ల కాలువల వరకు కడెం ఖానాపూర్ మండలాల రైతు భూములకు నీరందించాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రూ.20కోట్ల శాశ్వత లైనింగ్ కేటాయింపు కోసం కృషి చేయాలన్నారు. రైతాంగానికి ఇబ్బంది లేకుండా చూడాలని, ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. గండ్లు పడిన చోట వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. సమావేశంలో ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మడావి అంకుష్‌రావు, జిల్లా నాయకులు జక్కుల రాజన్న, మండల నాయకులు గోరెబాయ్, వర్మ మున్వరుల్లా పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ విజేతలకు ఘనస్వాగతం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

గత నెల 28 నుండి 30 వరకు కేరళలో నిర్వహించిన జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు సోమవారం ఘనస్వాగతం పలికారు. జాతీయ స్థాయి పోటీలలో కాగజ్‌నగర్ విద్యార్థులు తెలంగాణ సీనియర్ బాలికల విభాగంలో రెండో స్థానం, యూత్ బాలుర విభాగంలో రెండోస్థానం, తెలంగాణ సీనియర్ బాలుర విభాగంలో మూడో స్థానంలో విజయం సాధించగా వారిని సాఫ్ట్‌బాల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత రైల్వే స్టేషన్‌లో కలిసి అభినందించారు. వీరితో పాటు రాష్ట్ర కార్యదర్శి గురువేందర్, జిల్లా కార్యదర్శి ఇమ్మానుయేల్, దినకరన్, శైలజ ఉన్నారు.

సీసీ రోడ్డు, ప్రహరీగోడకు భూమిపూజ



నవతెలంగాణ - వాంకిడి

మండలంలోని బెండారా గ్రామంలో గల మార్కెట్‌యార్డులో సోమవారం ఎమ్మెల్యే ఆత్రం సక్కు సీసీ రోడ్డు, ప్రహరీగోడకు మార్కెట్ నిధులు రూ.80 లక్షలతో భూమిపూజ చేశారు. గతంలో మార్కెట్‌యార్డులో సీసీ రోడ్డు, ప్రహరీగోడ లేకపోవడంతో ఈ నిధులు మంజూరయ్యాయి. కార్యక్రమంలో ఎంపీపీ విమలాబాయి, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ పెంటు, ఏఎంసీ డైరెక్టర్‌లు గాదె ప్రవీణ్, ఉప్రె రోశన్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై పోరాడాలి



నవతెలంగాణ-నస్పూర్

పాఠశాలల్లో నెలకొన్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఈదునూరి అభినవ్ అన్నారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సీతారాంపల్లి 8,9,10వ తరగతి విద్యార్థిని విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను విద్యార్థులు, పాఠశాల ఇన్‌చార్జితో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలకు స్కావెంజర్ లేకపోవడం, ముఖ్యంగా మరుగుదొడ్లు లేక విద్యార్థినిలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా పిల్లలకు తాగు నీరు కూడా లేకపోవడం చాలా బాధాకరమన్నారు. పిల్లలకు కనీస సదుపాయలు లేకపోవడం కనీసం కూర్చోడానికి బెంచీలు, పుస్తకాలను పెట్టుకోడానికి డెస్క్ కూడా లేనటువంటి పరిస్థితి నెలకొందని తెలిపారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. అధికారులు స్పందించకుంటే రానున్న రోజుల్లో విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మండల కమిటీ సభ్యుడు రాకేష్, జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

- ఆదిలాబాద్ బస్టాండ్ ఎదుట నాయకుల బైఠాయింపు
- పోలీసులు, నాయకుల మధ్య తోపులాట

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పంచాయతీలకు నిధుల సమస్యపై కాంగ్రెస్ ఇందిరా పార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాకు తరలివెళ్లకుండా పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ పార్టీ శ్రేణులు సోమవారం బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఫ్లెక్సీని దహనం చేసే యత్నం చేయగా పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులు, పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసుల తీరును ఖండిస్తూ నాయకులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ప్రజాసమస్యలపై ప్రధాన ప్రతిపక్ష పార్టీగా పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వం అడ్డుకోవడం ఏంటని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్ అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలేనని భావించి కాంగ్రెస్ హయాంలో గ్రామపంచాయతీలకు నిధులను ఇచ్చిందన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధికి అడ్డుపడుతోందన్నారు. ఎన్ని నిర్భందాలు సృష్టించినా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.



కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి చరణ్‌గౌడ్, ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మకి ఆనంద్‌రావ్, మైనార్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్రోజ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సమీర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదిక్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ నాహీద్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తహెర్‌ఖాన్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బత్తుల మల్లయ్య, ఎస్సీ సెల్ కార్యదర్శి నాందేవ్, మావల మండల ఎస్టీ సెల్ చైర్మన్ ఆత్రం దత్తు ఉన్నారు.

కాగజ్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ అనుబంధ రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా కాగజ్‌నగర్‌లో కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. గ్రామాభివృద్ధి కోసం పంచాయతీలకు విడుదల చేసిన నిధులను సర్పంచ్‌లకు తెలియకుండానే మళ్లిస్తుండడంతో దీనిని నిరసిస్తూ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ధర్నా చేపట్టారు. దీనికి వెళ్లేందుకు సిద్ధమైన కాంగ్రెస్ నాయకులు షేక్ దస్తగిరి, దాసరి వెంకటేష్, షబ్బీర్‌హుస్సేన్, సిద్ధం శ్రీనివాస్‌లను తెల్లవారుజామున ఐదు గంటలకు అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు.



ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల మధ్య తోపులాట



కాగజ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

నవతెలంగాణ - కౌటాల

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. సోమవారం మండలంలోని గురుడపేట గ్రామంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గురుడుపేట గ్రామంలోనే రైతుబీమా, కళ్యాణలక్ష్మి, రైతుబంధు, పెన్షన్లు సుమారుగా రూ.17కోట్ల వరకు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. రైతాంగానికి ఎలాంటి సహాయ సహకారాలు అందించకుండా అధికారం కోసం మాయమాటలు చెప్పే వారి మాటలు నమ్మొద్దన్నారు. అంబలి, అన్నం పెడితే దాన్ని విమర్శించే దొంగ నాయకులు తిరుగుతున్నారన్నారు. తాను నియోజకవర్గ ప్రజల కోసం కాగజ్‌నగర్ పట్టణ కేంద్రంలో బస్టాండ్ వద్ద నిత్యన్నదాన సత్రాన్ని కొనసాగిస్తున్నానన్నారు. అన్ని మండలాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నభోజనం పెడుతున్నట్టు గుర్తు చేశారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెడితే దానిపై రాజకీయం చేయడం ఏంటని ప్రశ్నించారు. అసత్య ఆరోపణలు చేసే నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే నియోజకవర్గంలోని కళాశాలల విద్యార్థులకు ఒక్కరోజు భోజనం పెడితే అర్థమవుతుందన్నారు. కేసీఆర్ కిట్టు గర్భిణులకు రక్తహీనత ఉండకుండా



ముఖ్యమంత్రి పేరుతో పౌష్టికాహారం అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. బీజేపీ పాలక రాష్ట్రాల్లో తెలంగాణలో కొనసాగుతున్న ఏ ఒక్క పథకం కూడా నడవడం లేదన్నారు. మన పక్కనే ఉన్న మహారాష్ట్రలో పెన్షన్ కేవలం రూ.600 అందిస్తున్నారని, రైతులకు వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఇచ్చిన ఘనత వారికే చెందుతుందన్నారు. తెలంగాణలో కొనసాగుతున్న పథకాలు మహారాష్ట్రలో ఎందుకు కొనసాగడం లేదని ప్రశ్నించారు. గతంలో రూ.400 ఉన్న సిలిండర్ ఇప్పుడు రూ.1200 అయిందని, డీజీల్, పెట్రోల్ రూ.100 దాటించిన ఘనత కూడా బీజేపీకె దక్కుతుందన్నారు. గతంలో గురుడుపేట గ్రామంలో 300 ఇండ్లు ఇప్పించినట్టు గుర్తు చేశారు. యాపలగూడ వరకు రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, డుబ్బుల నానయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, వైస్ ఎంపీపీ నికాడె అమ్మక్క, గురుడుపేట సర్పంచ్ మెర్పెల్లి సునంద, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించండి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జోగు రామన్నను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబస్తీ, దళితబంధు వంటి పథకాలలో తమ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆక్షేపించారు. తమ ఆర్థిక సాధికారతకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ పరిధిలో దళితుల జనాభాలో మెజారిటీ కలిగిన తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సామాజిక వర్గంలోని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లా, మండల, గ్రామ కేంద్రాల్లో తమకు స్థలాలు కేటాయించి సంఘ భవనాలు నిర్మించాలని కోరారు. ఇంతవరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తాము నిరాదరణకు గురయ్యామని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర సమాచారం సేకరించి సంక్షేమ పథకాలలో అవకతవకలు జరగకుండా దృష్టి సారించాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే జోగు రామన్న సానుకూలంగా



స్పందించి తగిన చర్యలు చేపడతామని భరోసా కల్పించారన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాలెపు గణేష్, బరుకుంట సుభాష్, జిల్లపెల్లి నవీన్, గజ్జల అశోక్, అడిగం సునీల్, ఆరేపల్లి రాజేష్, అడిగా స్వామి, సుంకే అనిల్, లింగంపల్లి భూమయ్య, అఖిల్, సాయి, రాజు, దశరథ్, అనిల్, నర్సయ్య పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల నిరసన

రెబ్బెన : సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై 3న కోల్‌కతాలో జరగనున్న ఏబీసీసీఐ సమావేశంలో ప్రత్యేక ఎజెండా పెట్టి చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు సోమవారం గోలేటిలోని సివిల్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జనవరి 2, 3 తేదీల్లో నిరసన కార్యక్రమాలకు ఎస్‌సీసీడబ్ల్యుయూ ఐఎఫ్‌టీయూ పిలుపునిచ్చింది. సివిల్‌లో ఇప్పటికే హైపవర్ కమిటీ వేతనాలు అమలు జరుగుతున్నాయని, సింగరేణిలో ఇప్పటివరకు అమలు జరపకుండా వివక్షత చూపుతున్న ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనులు చేయించుకుంటూ శ్రమ దోపిడికి పాల్పడుతోందని కార్మికులు పేర్కొన్నారు. మొదటి కేటగిరి వేతనం, పర్మినెంట్, గ్రాట్యూటీ, చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని దశాబ్ధకాలానికి పైగా 30 వేల మంది సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పోరాడుతున్నారు. 18 రోజుల సమ్మె పోరాటాన్ని జాతీయ కార్మిక సంఘాలు ప్రభుత్వం ద్రోహం చేసి ఒప్పందం చేసుకున్న హామీలు ఇప్పటికీ అమలు జరపకుండా కాలయాపన చేస్తూ కాంట్రాక్టు కార్మికులను బానిసలుగా వాడుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచే అవకాశం ఉన్నప్పటికీ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్షత చూపుతోందని తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికుల ఏరియా కార్యదర్శి గోలేటి శ్రీనివాస్, ఏరియా అధ్యక్షుడు అరికిల్ల పోశం, గోపాల్, పోసుబాయి, స్వామి, సావిత్రి, లక్ష్మీ, రాణి, సికిందర్ పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు



నవతెలంగాణ-నార్నూర్

గుంజాల సబ్ సెంటర్ పరిధిలోని గర్భిణులకు సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డా.రాజమణి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు హెచ్ఈఓ నాందేవ్ పేర్కొన్నారు. వివిధ పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. తీసుకునే జాగ్రతలు, పౌష్టికాహారం లోపాలను వివరించారు. వారి వెంట సిహెచ్ఓ హిమబిందు, హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్, వైద్య సిబ్బంది రవీందర్, ఉష, విద్యారాణి, సురేష్, నగేష్ పాల్గొన్నారు.

అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

నవతెలంగాణ - రెబ్బెన

వ్యవసాయ అనుబంధ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. సోమవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో మార్కెట్‌యార్డులో రూ.35 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాదవేని మల్లేష్, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్, జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, సింగిల్‌విండో చైర్మన్ సంతోష్, సర్పంచ్ జగన్నాథం, ఎంపీటీసీ సంధ్యారాణి, మార్కెట్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు బీఎస్పీ నాయకుల స్వాగతం



నవతెలంగాణ-జైపూర్

రాజ్యాధికార యాత్రలో భాగంగా ఇందారం మీదుగా సిర్పూర్‌కు బయలుదేరి వెళ్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు బీఎస్పీ జిల్లా నాయకులు సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాదాసి రవీందర్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జ్ ఆవునూరి రవీందర్, అడ్వైజర్ కొంతం రాజు, జిల్లా నాయకులు సీహెచ్ శ్రావణ్, కె.విజయ్, చెన్నూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి తుంగపిండి రమేశ్, నిట్టూరి సారయ్య, బామ్‌సేవ్, నీలవేణి కుమార్, మందమర్రి పట్టణ అధ్యక్షులు తిరుపతి, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు మడిపల్లి రాములు, నస్పూర్ మండల నాయకులు సీహెచ్ మల్లేష్, ముత్యాల సాంబయ్య, నీలవేణి మధునయ్య, గడ్డం హరీష్, మందమర్రి నాయకులు పులిపాక శ్రీనివాస్, కన్నూరి కృష్ణ, జైదా కన్కయ్య, గడ్డం మురళి, గడిపల్లి శ్రీనివాస్, రాచర్ల విజయ్, రమేష్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని నుండి రాజీవ్ రహదారి మీదుగా కుమురం భీం- ఆసిఫాబాద్ జిల్లాకు వెళ్లారు.

పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - సిర్పూర్(టి)

విద్యారంగ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ టీఎస్ ఉద్యమాలు చేసి సాధించిన చరిత్ర ఉందని మండలాధ్యక్షుడు జాడి దేవాజీ అన్నారు. సోమవారం జెడ్పీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ సంఘానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యార్థుల సమస్యలపై అధ్యయనం చేసి విద్యారంగం అభివృద్ధి కోసం నిరంతరం పోరాటాలు చేసి ఎలాంటి సమస్యలున్నా స్పందించే ఏకైక సంఘం పీఆర్‌టీయూటీఎస్ అని అన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

ఎడ్ల బండి పోటీలకు ఆహ్వానం

నవతెలంగాణ - కౌటాల

చింతలమానెపల్లె మండంలోని బాలాజీ అనకోడ గ్రామంలో ఈ నెల 10న ఎడ్ల బండ్ల పరుగు పందెం పోటీలకు ముఖ్య అతిథిగా రావాలని గ్రామస్తులు ఎమ్మెల్యే కోనేరు కోనప్పను ఆహ్వానించారు. 1.5 కిలోమీటర్ల దూరం పరుగు పందెం ఉన్నట్టు వారు తెలిపారు. పోటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీలు బసార్కర్ విశ్వనాథ్, డుబ్బుల నానయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, సర్పంచ్‌లు వొజ్జెల మౌనీష్, మోర్లె రమేష్, మెర్పెల్లి సునంద, సోమయ్య వైస్ ఎంపీపీ నికాడె అమ్మక్క, ఎంపీటీసీలు మనీష్, ఉప సర్పంచ్ తిరుపతి, సుజాత, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెర్పెల్లి సదాశివ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ మెర్పెల్లి బ్రహ్మయ్య, కోఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీ, మాజీ ఎంపీపీ గంగారాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆదె వసంత్‌రావు, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు ఒజ్జెల వెంకటేశ్వర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సంతోష్, బాపు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, కార్యక్రమాలు పాల్గొన్నారు.